సోమవారం
04.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

విధేయతకు పట్టం

- డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు నమ్మిన బంటు..
- మానుకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠంపై గిరిజన యువకుడు
- ఇస్లావత్ సుధాకర్‌నాయక్ ఎంపికపై పార్టీలో చర్చ
- చైర్మన్ పదవి కోసం సీనియర్ల పోటాపోటీ..
- చక్రం తిప్పిన విప్ !
- ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం
- ఉన్నత విద్యావంతుడు, వివాదరహితుడిగా సుధాకర్‌నాయక్‌కు పేరు
- డోర్నకల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు
- పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా విధులు
- త్వరలోనే కొలువుదీరనున్న కొత్త పాలకమండలి..

అక్షరదర్బార్, మహబూబాబాద్ :

ఉత్కంఠకు తెరపడింది. మానుకోట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పీఠం నిరుపేద గిరిజన బిడ్డను వరించింది. చైర్మన్ పదవి కోసం అధికార పార్టీ నుంచి సీనియర్లు పోటీ పడినప్పటికీ యువకుడైన సుధాకర్‌నాయక్‌కు అనూహ్యంగా ఛాన్స్ దక్కింది. ఉన్నత విద్యావంతుడు, సౌమ్యుడు, వివాదరహితుడు అయిన సుధాకర్‌నాయక్ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పార్టీ కోసం పని చేశారన్న గుర్తింపు ఉంది. అంతేగాక కెరీర్‌ను ఫణంగాపెట్టి, డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం కోసం తనవంతుగా కృషి చేశారన్న పేరుంది. ఈక్రమంలోనే పార్టీకి సుధాకర్‌నాయక్ అందించిన సేవలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం కీలకమైన మానుకోట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కట్టబెట్టింది. రెండురోజుల క్రితం ఉత్తర్వులు జారీచేసింది. త్వరలోనే కొత్త పాలకవర్గం కొలువు దీరనుంది. సుమారు నాలుగు దశాబ్దాల చరిత్ర గల మానుకోట మార్కెట్ చైర్మన్ పదవిని నాలుగు పదుల వయస్సు కూడాలేని యువకుడు అధిష్టించడంపై పార్టీ శ్రేణుల నుంచీ హర్షం వ్యక్తమవుతోంది.

పురావస్తుశాఖలో పీహెచ్‌డీ..

ఇస్లావత్ సుధాకర్‌నాయక్ స్వస్థలం సీరోలు మండలంలోని రేకులతండా (ఎస్). తల్లిదండ్రులది సాధారణ వ్యవసాయ కుటుంబం. 2016లో గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి పురావస్తు శాఖ (ఆర్కియాలజీ)లో పీజీ పూర్తిచేశారు. ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్నారు. విద్యార్ధి దశ నుంచే ఎన్ ఎస్ యూఐలో చురుగ్గా పాల్గొన్నారు. విద్యార్థుల సమస్యలపై గళమెత్తారు. పీజీలో అప్పటి ఏపీ సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ పొందారు. 2016లోనే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న సుధాకర్‌నాయక్.. అప్పటి నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. 2018, 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. డోర్నకల్ నియోజవకర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కొనసాగుతున్నారు. కురవి, సీరోలు మండలాల్లో 1271 సభ్యత్వాలు చేపట్టి నేతల దృష్టిని ఆకర్షించారు. తెలంగాణలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో ఆయనతో కలిసి నడిచారు. అదేవిధంగా పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషిచేశారు. రైతు డిక్లరేషన్, రచ్చబండలాంటి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పనిచేశారు. పేదరికం వెంటాడుతున్నా ఉన్నతమైన కెరీర్‌ను వదులుకొని ఐదేండ్లుగా రాత్రింబవళ్లు మూడు రంగుల జెండాను భుజానమోస్తున్న సుధాకర్‌నాయక్ సేవలకు మానుకోట మార్కెట్ చైర్మన్ పదవి దక్కడం ద్వారా సరైన గుర్తింపు లభించినట్లయిందని డోర్నకల్ కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది.

చక్రం తిప్పిన రాంచంద్రునాయక్

డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ కు ఇస్లావత్ సుధాకర్‌నాయక్ ప్రధాన అనుచరు డు. పార్టీకి వీర విధేయుడుగా నియోజకవర్గం లో పేరుంది. ఈ నేపథ్యంలోనే సుధాకర్‌నాయ క్‌కు మానుకోట మార్కెట్ చైర్మన్ కోసం ఎమ్మె ల్యే రాంచంద్రునాయక్ తీవ్రంగా ప్రయ త్నించారు. జిల్లాలో కేసముద్రం, తొర్రూరు, మానుకోట మూడు మార్కెట్ కమిటీలు ఉండ గా, అందులో మహబూబాబాద్ మార్కెట్ కమి టీ చైర్మన్ పదవి కోసం పోటీ తీవ్రంగా ఉంది. మహబూబాబాద్, డోర్నకల్ నుంచే జిల్లాలోని పక్క నియోజకవర్గాల నుంచి కూడా పలువురు సీనియర్ నేతలు చైర్మన్ పదవి కోసం తమవం తు ప్రయత్నాలు చేశారు. కేసముద్రం, తొర్రూరు మార్కెట్ కమిటీలను ముందే ప్రకటించిన ప్రభుత్వం.. మానుకోట మార్కెట్ కమిటీపై మల్లగుల్లాలు పడింది. సుదీ ర్ఘ కసరత్తు తర్వాత ఎట్టకేలకు కొత్త పాలక వర్గాన్ని ప్రకటించింది. అయితే.. సుధాకర్ నాయక్‌కు పదవి కోసం ఎమ్మెల్యే

రాంచంద్రు నాయక్ తనదైన స్టైల్‌లో చక్రంతిప్పి నట్లు తెలుస్తోంది. ఆయన ఎంపి క పై అనేక అవాంతరాలు వచ్చినా అధిగమించి, అధిష్టానా న్ని ఒప్పించి, మెప్పించినట్లు టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో కష్టాలు, నష్టా లు భరించి పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన సమర్థులకు ఖచ్చితంగా ప్రభుత్వంలో పదవులు లభిస్తుంద న్న సంకేతాలను రాంచంద్రునాయక్ క్యాడర్‌లోకి బలంగా పంపారనే చర్చ జరుగుతోంది.

సీఎం రేవంత్ పాదయాత్ర

- ఈనెల 8న యాదాద్రి జిల్లాలో పర్యటన
- అదేరోజు వలిగొండలో మూసీ వెంట నడక

అక్షరదర్బార్, హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలను కలుసుకునేందుకు సిద్ధమ య్యారు. ఈ మేరకు నవంబర్ 8వ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని.. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం వైటీడీఏ, జిల్లా అధికారులతో కలిసి యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్షించనున్నారు. అనంతరం.. మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య యాత్ర పేరుతో సీఎం రేవంత్ రెడ్డి తలపెట్టిన పాదయాత్రను వాడపల్లి నుంచి ప్రారంభించ నున్నారు. ఈ పాదయాత్ర.. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి నుంచి సంగెం, భీమలింగం వంతెన వరకు సాగనుంది. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయ నున్నారు. ఈక్రమంలోనే.. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

ఆత్మబంధు ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం

చైర్మన్ గాజర్ల అశోక్‌కు అభినందనలు

అక్షరదర్బార్, హన్మకొండ : ఆత్మబంధు ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయాన్ని వరంగల్ పశ్చిమ, భూపాలపల్లి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు సోమవారం ప్రారంభించారు. హన్మకొండలోని గ్రీన్ స్క్వేర్ ప్లాజాలో నూతనంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆత్మబంధు చైర్మన్ గాజర్ల అశోక్, సామాజికవేత్త ఇన్నయ్య, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ఆదర్శ లా కాలేజ్ చైర్మన్ బూర విద్యాసాగర్, సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ నారాయణరెడ్డి, శాఖమూరి అమర్, మేడికేర్ హస్పిటల్ డైరెక్టర్ చెన్నపరెడ్డి, డాక్టర్ పిల్లి సాంబశివ రావు, సంఘమిత్ర కళాశాల చైర్మన్ గుర్రపు రవీందర్, డాక్టర్ ఏకు నవీన్, కేశవ కళాశాల డైరెక్టర్ ప్రభాకర్, వెంకటేశ్వర్లు, పులి వెంకట్ గౌడ్, ఎన్ ఎస్ ఆర్ సంపత్ రావు, మార్క విజయ్ కుమార్, గుమ్మడి హరిబాబు, దబ్బేట రమేష్, గునిగంటి శ్రీనివాస్, పులి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటీసీలు చల్ల చక్రపాణి, ఓరం సమ్మన్న, రామప్ప అకాడమీ చైర్మన్ చందు హాజరై సంస్థకు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు రమేష్, శ్రీనివాస్, రవీందర్, విజయ్, విశ్వనాథ్, పవన్, సమ్మన్న, చందర్, నవీన్, రోహిత్‌తోపాటు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.